క్లుప్తంగా

అంబులెన్స్ కేటాయించాలి

అడ్డాకుల: మూసాపేట మండల కేంద్రంలో 108 అంబులెన్స్‌ను కేటాయించాలని బీఎస్పీ ఆధ్వర్యంలో శనివారం తహసీల్దార్ ఆర్.రాజుకు వినతిపత్రం అందజేశారు. ఆపార్టీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వేముల కొండన్న ఆధ్వర్యంలో వివిధ గ్రామాలకు చెందిన వారు తహసీల్దార్‌ను కలిశారు. ప్రమాదాలు జరిగినప్పుడు బాధితులను ప్రైవేటు వాహనాల్లో తరలించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తంచేశారు. సాయిలు, ఆంజనేయులు, కర్వ అంజన్న, బీరప్ప, అబ్దుల్లా, రాములు, కృష్ణయ్య ఉన్నారు.

బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ



అడ్డాకుల: మండలంలోని కందూర్ గ్రామానికి చెందిన దేవాలయ కమిటీ మాజీ సభ్యుడు రాచాల ప్రభాకర్‌రెడ్డి అనారోగ్యంతో శనివారం మృతిచెందారు. బాధిత కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పరామర్శించారు. ప్రభాకర్‌రెడ్డి మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చినారు. మాజీ జెడ్పీటీసీ రాజశేఖర్‌రెడ్డి, జితేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రమేష్ గౌడ్, రాజు, చల్మారెడ్డి, చంద్రమౌళి ఉన్నారు.

రోడ్డు పనులు ప్రారంభం



మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: పదోవార్డు పరిధిలోని క్రిస్టియన్‌పల్లిలో శనివారం సీసీ రోడ్డు పనులను మున్సిపల్ చైర్మన్ ఎ.ఆనంద్ కుమార్‌గౌడ్ ప్రారంభించారు. అయోధ్యనగర్‌లో పర్యటించారు. కొత్తగా నిర్మిస్తున్న బైపాస్‌కు ఇరువైపులా ఇళ్లు ఉండటంతో రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడతాయని స్థానికులు ఫిర్యాదు చేశారు. కాలనీలో పలుచోట్ల డ్రెయినేజీలు పూర్తిస్థాయిలో లేకపోవడంతో మురుగు రోడ్లపైకి వస్తోందని వాపోయారు. స్పందించిన ఆయన వీలైనంత తొందరగా అండర్‌గ్రౌండ్ బ్రిడ్జి లేదా చౌరస్తా ఏర్పాటు చేస్తామన్నారు. ఎంఈ యు.బస్వరాజ్, కాంగ్రెస్ నాయకుడు ఎం.రాజు, స్థానికులు యాదయ్య గోటూరి రాజు, రాంనరేష్, రఘు తదితరులు ఉన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

స్టేషన్ మహబూబ్‌నగర్: మైనార్టీ సంక్షేమశాఖ ద్వారా గ్రూప్–2 పరీక్షకు రెండు నమూనా పరీక్షల కోసం ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి శంకరాచారి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. వచ్చేనెల 2, 3, 9, 10తేదీల్లో ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 4.30గంటల వరకు నమూనా పరీక్షలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 29లోగా ఐడీఓసీలోని మైనార్టీ సంక్షేమశాఖ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలన్నారు.

ఆర్థిక సాయం

అడ్డాకుల: మండలంలోని కందూర్ గ్రామానికి చెందిన జంగం రుక్మమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. శనివారం బాధిత కుటుంబాన్ని బీజేపీ జిల్లా నాయకుడు మున్నూర్ రమేష్ పరామర్శించారు. రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. మల్లేష్, రమేష్, బూరయ్య, వెంకటయ్య తదితరులు ఉన్నారు.

26న ఉచిత కంటి వైద్యశిబిరం

పాలమూరు: ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఈనెల 26న ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం వరకు ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు ఆసంఘం అధ్యక్షుడు నర్సింహులు, కార్యదర్శి నారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో ఉన్న తెలంగాణ రిటైర్డ్ పెన్షనర్స్ భవన్‌లో ఈశిబిరం నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలో ఉన్న పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులు ఈశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

'కుక్కలను తరలించాలి'



కోయిల్‌కొండ: మండలంలోని పలు గ్రామాల్లో కుక్కల బెడద అధికం ఉందని, వాటిని వెంటనే ఇక్కడి నుంచి తరలించాలని శనివారం కాంగ్రెస్ నాయకులు ఎంపీడీఓ కార్యాలయ సూపరింటెండెంట్ హరిశ్చంద్రారెడ్డికి వినతిపత్రం అందించారు. కుక్కల వలన ప్రజలు గాయాలపాలైన సంఘటనలు ఉన్నాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్, మోహన్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, కృష్ణ, శంకర్ నాయక్, సత్యం, నవీన్‌నాయక్ పాల్గొన్నారు.

వంట గదుల్లో పరిశుభ్రత పాటించాలి



మహబూబ్‌నగర్: కేజీబీవీలో తనిఖీ చేస్తున్న అడిషనల్ కలెక్టర్ శివేంద్రప్రతాప్

- అడిషనల్ కలెక్టర్ శివేంద్రప్రతాప్
- కేజీబీవీలో తనిఖీలు

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్ : వంట, తినేగదులు, స్టోర్‌రూంల్లో పరిశుభ్రత పాటించాలని సిబ్బందిని అడిషనల్ కలెక్టర్ శివేంద్రప్రతాప్ ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని ఏనుగొండ వద్ద ఉన్న కేజీబీవీని అడిషనల్ కలెక్టర్ శివేంద్రప్రతాప్ శనివారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు అందిస్తున్న భోజనం, తాగునీటిని పరిశీలించారు. వారికున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. సీఎంఓ బాలుయాదవ్, కేజీబీవీ ఎస్‌ఓ శంకరమ్మ, అధ్యాపకులు పాల్గొన్నారు.

వార్డెన్లు కృషి చేయాలి

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: విద్యార్థులకు ప్రభుత్వ హాస్టల్స్‌లో నాణ్యమైన ఆహారం అందించేందుకు వార్డెన్లు కృషి చేయాలని కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. ఈమేరకు జిల్లా కేంద్రంలోని ఎస్సీ బాలుర హాస్టల్‌ను శనివారం ఆమె ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఈమేరకు తనిఖీల్లో వంటగది శుభ్రంగా లేకపోవడంతో వార్డెన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. హాస్టల్ పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, నాణ్యమైన ఆహారం అందించాలని సూచించారు. ఆనంద నిలయాన్ని తనిఖీచేసిన ఆమె జీరా రైస్ మాడిపోవడాన్ని చూసి వార్డెన్‌ను హెచ్చరించారు. ఎస్సీ సంక్షేమ అధికారి సుదర్శన్ ఉన్నారు.

కేజీబీవీ పాఠశాలను సందర్శించిన..

మహమ్మదాబాద్: విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని తహసీల్దార్ తిరుపతయ్య ఆదేశించారు. శనివారం మండల కేంద్రంలోని కస్తూర్బా గురుకుల పాఠశాలను ఎంఈఓ రాజునాయక్, ఎంపీఓ నరేందర్‌రెడ్డితో కలిసి సందర్శించారు. పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడారు. భోజనం ఎలా ఉందన్న విషయాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వంట గదులు, తరగతి గదులు, డార్మెటరీ రూమ్‌లను పరిశీలించి పలు సలహాలు ఇచ్చారు. ప్రిన్సిపాల్ లక్ష్మి ఉన్నారు.

ఎస్సీ హాస్టల్ పరిశీలన

హన్వాడ: స్థానిక ఎస్సీ హాస్టల్‌ను తహసీల్దార్ కిష్ట్యానాయక్ శనివారం పరిశీలించారు. విద్యార్థులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు సానుకూలంగా స్పందిస్తూ తహసీల్దార్‌కు సమాధానమిచ్చారు. మరుగుదొడ్డి, మూత్రశాలలకు ఇబ్బందులు ఎదురవుతున్నట్లు విద్యార్థులతో పాటు హాస్టల్ వార్డెన్ సత్యనారాయణ తహసీల్దార్‌కు సమస్యను వివరించారు. గుత్తేదారుతో మాట్లాడి సమస్యను సత్వరమే పరిష్కరించి వెంటనే పనులు పూర్తిచేయాలని సూచించారు. విద్యార్థులకు వడ్డించే వంట, సామగ్రి, స్టోర్ రూంను పరిశీలించారు. సహపంక్తి భోజనం చేశారు.

స్పెషల్ ఆఫీసర్లకు ఆదేశం

భూత్పూర్: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మండల ప్రత్యేకాధికారి వేణుగోపాల్ స్పెషల్ ఆఫీసర్లను ఆదేశించారు. భూత్పూర్‌లోని కేజీబీవీ, జ్యోతిరావుపూలే బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలను తహసీల్దార్ రహమాన్, ఎంఈవో ఉషారాణితో కలిసి పరిశీలించారు. వంటకాల వివరాలను అడిగి తెలుసుకున్నారు.

విద్యార్థులతో కలిసి భోజనం

జడ్చర్ల టౌన్: మండలంలోని పోలేపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో శనివారం మధ్యాహ్నం విద్యార్థులతో కలసి ఆర్‌బీఎస్‌కే వైద్యులు డా.సునీల్, లీల భోజనం చేశారు.

దేవరకద్ర: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎంఈఓ బలరాం సూచించారు. శనివారం దేవరకద్రలోని కేజీబీవీ పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. ఈసందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న బోజనాన్ని పరిశీలించారు.



మహమ్మదాబాద్‌లో..



హన్వాడలో..



భూత్పూర్‌లో..

సత్యసాయి ఆశీస్సులు ఉండాలి



వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

స్టేషన్ మహబూబ్‌నగర్: భగవాన్ సత్యసాయిబాబా ఆశీస్సులు మనందరిపై ఉండాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రం వెంకటేశ్వరకాలనీలోని సత్యసాయి మందిరంలో శనివారం సత్యసాయిబాబా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం ఓంకారం, మహా నగర సంకీర్తన, భజనలు, భక్తిగీతాలు ఆలపించారు. ఎమ్మెల్యే యెన్నం మాట్లాడుతూ చాలా ఏళ్ల క్రితమే సాయిబాబా విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టిసారించి కొన్ని లక్షలమందికి ఉచిత వైద్యం, విద్యను అందించారని అన్నారు. మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్, తిరుమల వెంకటేశ్, నర్సింలు, రాఘవేందర్, శ్రీనివాస్‌రెడ్డి, సత్యసాయి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

మరుగుదొడ్లు నిర్మించాలని వినతి

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: కళాశాలలో కొన్ని సంవత్సరాలుగా మరుగుదొడ్లు లేవని, వాటిని నిర్మించాలని బీఈడీ కళాశాల విద్యార్థులు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డిని వేడుకున్నారు. శనివారం బీఈడీ కళాశాలను తనిఖీచేసిన ఎమ్మెల్యే విద్యార్థుల సమస్యలు అడిగి తెలుకున్నారు. కళాశాలలోకి బయటికి వ్యక్తులు వస్తున్నారని, తరగతి గదులు ఊడ్చేవారు లేక దుమ్ము కొట్టుకుపోయాయని ఎమ్మెల్యే దృష్టికి విద్యార్థులు తీసుకొచ్చారు. ఎమ్మెల్యే కళాశాల సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తంచేశారు. విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటుంటే ప్రిన్సిపాల్, అధ్యాపకులు, ఇతర సిబ్బంది ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. వీలైనంత త్వరగా కాంట్రాక్టర్‌ను పిలిపించి మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించి పనులు ప్రారంభించాలని ఆదేశించారు. విద్యార్థులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

డైట్ కళాశాల కోసం రూ.8 కోట్లు

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డైట్ కళాశాల నిర్మాణానికి రూ.8 కోట్లను విడుదల చేసినట్లు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డైట్ కళాశాలలో నూతన భవన నిర్మాణానికి ఆయన భూమిని పరిశీలించారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ నర్సింహ్మారెడ్డి, డైట్ ప్రిన్సిపాల్ మెరాజుల్లాఖాన్, కౌన్సిలర్ నర్సింహారెడ్డి, గంజి ఆంజనేయులు, చంద్రకుమార్‌గౌడ్ పాల్గొన్నారు.

బాధితులకు న్యాయం చేయాలి

జీఓ 317లో నష్టపోయిన బాధితులకు న్యాయం చేయాలంటూ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డికి పీఆర్టీయూ తెలంగాణ సంఘం ఆధ్వర్యంలో క్యాంప్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. పీఆర్టీయూ వ్యవస్థాపక అధ్యక్షుడు హర్షవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ఈ జీఓతో అనేక మంది ఉపాధ్యాయులు స్థానికతను కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. నాయకులు యుగధంర్, భూపతిసింగ్, నాగిరెడ్డి, శ్యాంబాబు, రమాకాంత్ పాల్గొన్నారు.

ముగిసిన సమగ్ర సర్వే

- డేటాఎంట్రీ నమోదు ఆరంభం

జడ్చర్ల టౌన్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే శనివారం ముగిసింది. మండలంలో మొత్తం 28,836 కుటుంబాలను 218 మంది ఎన్యుమరేటర్లు సర్వే చేశారు. మున్సిపాలిటీ పరిధిలో 13,504కుటుంబాలను 106మంది సర్వే నిర్వహించారు. మండలంలోని 45 గ్రామపంచాయతీల్లో 15,333 కుటుంబాలను 112మంది సర్వే పూర్తిచేశారు. మున్సిపాలిటీలో400, గ్రామాల్లో 400 కుటుంబాల సర్వే చేయాల్సి ఉంది. ఇళ్లకు తాళాలు వేసి ఉండటంతో అవి కాలేకపోయాయి. పూర్తయిన సర్వే వివరాలు ఆన్‌లైన్‌లో నమోదుచేసే కార్యక్రమం ఆరంభమైంది. మున్సిపాలిటీలో 32మంది, మండలంలో 40మంది విడతల వారీగా నమోదులు చేస్తున్నారు.

సర్వర్ సమస్య

సర్వేకు సర్వర్ సమస్య అడ్డుగా మారింది. మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ కార్యాలయం, డిగ్రీ కళాశాలలో కంప్యూటర్లు ఏర్పాటుచేసి సర్వే చేస్తున్నారు. మండలంలో గంగాపురం జెడ్పీ హైస్కూల్, శ్లోకబిర్ల స్కూల్, మండల పరిషత్ కార్యాలయాల్లో ఆన్‌లైన్ చేస్తున్నారు. అన్నిప్రాంతాల్లోనూ సర్వర్ సమస్య ఉత్పన్నమవుతోంది. ఒకేసారి డేటా ఎంట్రీ కొనసాగుతుండటంతో ఇక్కట్లు తలెత్తుతున్నాయి. సోమవారం నుంచి పూర్తిస్థాయిలో ఆన్‌లైన్ పనులు ముందుకు సాగనున్నాయి. డేటా ఎంట్రీని జెడ్పీ సీఈఓ వెంకట్‌రెడ్డి, ఎంపీడీఓ విజయ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి పర్యవేక్షించారు.



డేటా ఎంట్రీ చేస్తున్న కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది

ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

- సీఐటీయూ కోశాధికారి చంద్రకాంత్

మహబూబ్‌నగర్ న్యూటౌన్: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి చంద్రకాంత్ పిలునిచ్చారు. శనివారం మహబూబ్‌నగర్ పట్టణంలోని మున్సిపల్ కార్మికుల అడ్డాల వద్ద ఈ నెల 26న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని ప్రచారం నిర్వహించారు. ఆల్‌ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిర్వహించే మహాధర్నా కార్యక్రమంలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఏఐటీయూసీ జిల్లా నాయకులు సురేష్, టీయూసీఐ నాయకుడు వెంకటేశ్, సీఐటీయూ కన్వీనర్ రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

మహాధర్నాను విజయవంతం చేయాలి

మిడ్జిల్: కార్మికుల కనీస వేతన చట్టం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 26న మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో తలపెట్టిన మహాధర్నాను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా నాయకుడు కురుమూర్తి అన్నారు. శనివారం మండల కేంద్రంలో మహాధర్నా కరపత్రాలను విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వం కార్మికులను అన్నిరంగాల్లో మోసం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు ఏకమై కేంద్ర ప్రభుత్వంపై పోరాటం చేయాలని కోరారు. సత్తయ్య, బంగారు. కృష్ణయ్య, అచ్చలయ్య, యాదయ్య, మల్లేష్ పాల్గొన్నారు.



మిడ్జిల్: కరపత్రాలను విడుదల చేస్తున్న సీఐటీయూ నాయకులు

బాధ్యతగా రక్తదానం చేయాలి

పాలమూరు: సత్యసాయిబాబా జయంతి సందర్భంగా శనివారం రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో పట్టణంలోని వెంకటేశ్వర కాలనీలో ఉన్న సాయిబాబా ఆలయంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ చైర్మన్ నటరాజ్ మాట్లాడుతూ తలసేమియా పిల్లలను ఆదుకోవడం అందరి బాధ్యత అని అన్నారు. ఈ శిబిరం ద్వారా 27 యూనిట్ల రక్తం సేకరించారు. మందిరం కన్వీనర్ లక్ష్మణరావు, చంద్రకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

పేదలకు దుస్తుల పంపిణీ

గండేడ్: పేదలకు ఎన్నో సేవలుచేసి పునజర్జన్మలనిచ్చి ఎందరో గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిన పుట్టపర్తి సత్యసాయిబాబా అని సత్యసాయి సేవా సమితి జిల్లా కోఆర్డినేటర్ శివమల్లప్ప తెలిపారు. మండలంలోని వెన్నాచేడ్ సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో శనివారం పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భజనమండలి పలు కార్యక్రమాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు.



మహబూబ్‌నగర్‌లో రక్తదానం చేస్తున్న దాతలు

వ్యక్తికి తీవ్ర గాయాలు

భూత్పూర్: పట్టణ సమీపంలోని నాగర్‌కర్నూల్ వెళ్లే దారిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు, ప్రయాణికుల కథనం మేరకు.. భూత్పూర్ నుంచి నాగర్‌కర్నూల్ వైపు వెళ్తుండగా పెద్దకొత్తపల్లి మండలం పెద్ద కర్పాముల గ్రామానికి చెందిన లక్ష్మయ్య బైక్‌పై వెళ్తుండగా ఆర్టీసీ అద్దె బస్సు ఢీకొంది. లక్ష్మయ్యకు తీవ్ర గాయాలు కాగా జిల్లా ఆసుపత్రి తరలించారు.

యువకుడికి అభినందనలు

గండేడ్: మండలంలోని వెన్నాచేడ్ గ్రామానికి చెందిన రాజశేఖర్ అనే యువకుడు జూనియర్ లెక్చరర్‌గా ఉద్యోగం సాధించాడు. టీజీపీఎస్‌ఈ విడుదల చేసిన ఫలితాల్లో ఉత్తమ ర్యాంకు సంపాదించడంతో గ్రామస్తులు, స్నేహితులు శనివారం అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉద్యోగం పొందినట్లు రాజశేఖర్ తెలిపారు. జూనియర్ లెక్చరర్‌గా విద్యా బోధన చేయాలనే కల నెరవేరిందన్నారు.

డిప్యూటేషన్లు రద్దు చేయాలి

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: గతంలో అధికారులు పలువురి ఉపాధ్యాయులకు ఓరల్ డిప్యూటేషన్లు ఇచ్చారని, వాటిని రద్దు చేయా లని ఎస్టీయూటీఎస్ సంఘం నాయకులు డీఈఓను కోరారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆయనకు సంఘం సభ్యులు శు భాకాంక్షలు తెలిపారు. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేశ్వర్లు, కార్యదర్శులు తాహెర్ తదితరులు పాల్గొన్నారు.

శబరిమలైకి చేరిన మహా పాదయాత్ర



నవాబుపేట: అయ్యప్ప మాల ధరించిన స్వాములు శబరిమలైకి పాదయాత్రగా బయలుదేరారు. 35రోజుల పాటు సాగిన పాదయాత్ర శనివారం శబరిమలైకి చేరుకుంది. గత నెల 19న మండల కేంద్రంలో శివాలయంలో ఇరుముడి ధరించిన స్వాములు పాదయాత్రగా శబరికి బయలుదేరి స్వామిని దర్శించుకున్నారు. ఈ పాదయాత్రలో మండల కేంద్రానికి చెందిన బోని, సాయి, బంటితో పాటు యన్మన్‌గండ్లకు చెందిన గురుస్వామి సురేష్‌రెడ్డి ఉన్నారు.

సత్రం నిర్మాణానికి రూ.51వేలు విరాళం



అడ్డాకుల: మూసాపేట మండల కేంద్రంలోని సంకల్పసిద్ధి హరిహర అయ్యప్ప క్షేత్రం వద్ద అన్నదాన సత్రం నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చారు. మూసాపేటకి చెందిన మధుక అలివేల, రాజేందర్ దంపతుల కుమారుడు కిరణ్‌కుమార్ కుటుంబ సమేతంగా ఆలయానికి వచ్చి రూ.51వేలను శనివారం ఆలయ నిర్వాహకులకు విరాళంగా అందజేశారు. ఆలయ నిర్వాహకులు వారిని సత్కరించారు. తిరుపతయ్య గౌడ్, కొంగరి శ్రీనివాసులు, మేకల ప్రభాకర్, నర్సింహ్మారెడ్డి, సతీష్‌సాగర్, భాను ఉన్నారు.

విద్యార్థులకు స్వాగత కార్యక్రమం

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: జిల్లా కేంద్రంలోని సెయింట్ మేరీస్ కళాశాలలో నూతన విద్యార్థులకు స్వాగత కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పీయూ వీసీ ఓఎస్డీ మధుసూదన్‌రెడ్డి హాజరై ప్రసంగించారు. విద్యార్థులు భవిష్యత్తు లక్ష్యాలను నిర్దేశించుకుని చదవాలన్నారు. సమయం ఎంతో విలువైందని, కళాశాలలో చదువులు పూర్తిచేసిన వెంటనే ఉద్యోగాలు సాధించాలని సూచించారు. కళాశాల సిబ్బంది జయంతి, స్వప్నవిల్‌రాజ్, జయకుమార్, స్పందన, వాత్సల్య పాల్గొన్నారు.

అధికారులు చర్యలు తీసుకోరా?

- ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

జడ్చర్ల: అసెంబ్లీ సమావేశాల్లో సమస్యలు సభ దృష్టికి తెచ్చిన అధికారులు చర్యలు తీసుకోరా అంటూ ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ప్రశ్నించారు. శనివారం హైదరాబాద్‌లో స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. ఉదండాపూర్ రిజర్వాయర్ నిర్మాణానికి సంబంధించి భూసేకరణలో అక్రమాలు జరిగాయని, పోలేపల్లి సెజ్‌లో ఫార్మా కంపెనీల కాలుష్యంతో పరిసరాలు కలుషితంగా మారాయని ఇలా పలు సమస్యలు అసెంబ్లీ మాట్లాడినా సంబంధిత అధికారులు విచారణ చేపట్టలేదన్నారు. తాను అడిగిన ప్రశ్నలకు సమాధానాలు రాకపోతే ఇక అసెంబ్లీ సమావేశాలు ఎందుకని ప్రశ్నించారు. బాదేపల్లి మార్కెట్ యార్డును స్పెషల్‌గ్రేడ్ నుంచి సెలక్షన్ గ్రేడ్‌గా స్థాయిని పెంచి సిబ్బంది తదితర సౌకర్యాలను పెంచాలని మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావును కలిసి విన్నవించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.



స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు ఫిర్యాదు చేస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

ఓటరు నమోదు పక్కాగా చేపట్టాలి

- అడిషనల్ కలెక్టర్ మోహన్‌రావ్

రాజాపూర్: 18 సంవత్సరాల నిండిన అర్హులైన ప్రతిఒక్కరిని ఓటరు నమోదును పక్కాగా చేపట్టాలని అడిషనల్ కలెక్టర్ మోహన్‌రావ్ అన్నారు. శనివారం మండల కేంద్రంతో పాటు ముదిరెడ్డిపల్లి గ్రామంలో నిర్వహించిన ఓటరు నమోదు స్పెషల్ క్యాంప్‌ను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా మోహన్‌రావ్ మాట్లాడుతూ ఆధార్‌కార్డు ఆధారంగా ఓటరు నమోదు చేయకూడదన్నారు. 18 సంవత్సరాలు వయస్సు నిండి ఉన్న స్కూల్ సర్టిఫికెట్ ఆధారంగానే ఓటరు నమోదు చేయాలని బీఎల్‌ఓలకు సూచించారు. శని, ఆదివారం రోజుల్లో నిర్వహిస్తున్న ఈ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకునేలా చూడాలని ఆదేశించారు. 18 సంవత్సరాలు నిండిన యువత ఎక్కువగా ఆన్‌లైన్‌లోనే నమోదు చేసుకుంటున్నారని తహసీల్దార్ విద్యాసాగర్‌రెడ్డి అడిషనల్ కలెక్టర్‌కు తెలిపారు. ఆర్‌ఐలు అనిత, యాదయ్య, బీఎల్‌ఓలు ఉన్నారు.



ఓటరు నమోదును పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్ మోహన్‌రావ్

ప్రజాపాలనపై కళాజాతా ప్రదర్శన

దేవరకద్ర: మండల కేంద్రంతో పాటు వెంకటాయపల్లి, డోకూర్ గ్రామాల్లో ప్రజాపాలనపై శనివారం కళాజాతా ప్రదర్శన నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలపై కళాజాత బృందం ఆటపాటలతో అవగాహన కల్పించారు. డిసెంబర్ 7వరకు జరిగే కళాజాతను విజయవంతం చేయాలని కోరారు. ఈఓ సీత్యానాయక్, కళాకారులు విజయ్‌కాంత్, జయప్రకాష్, లక్ష్మణ్, ఉదయ్‌కుమార్, ఫ్రాంక్లిన్, సంతోషమ్మ, పద్మ ఉన్నారు.

ముగిసిన వేడుకలు

జడ్చర్ల టౌన్: సత్యసాయి మందిరంలో నిర్వహించిన సాయిబాబా 99వ జయంతి ఉత్సవాలు శనివారం రాత్రి ముగిశాయి. ఉత్సవాలు చివరిరోజున సత్యసాయి సత్యనారాయణస్వామి వ్రతం, పుట్టపర్తి వాస్తవ్యులు రాజారావు సందేశం, మహామంగళహారతి, అన్నదానం, పల్లకిసేవలు జరిపించారు. రాత్రి చిన్నారులతో కేక్‌కట్ చేశారు.

నవాబుపేట: మండల కేంద్రంలో సీనియర్ సిటిజన్ ఫోరం నాయకులు, సాయి భక్తులు సాయి జయంతిని జరుపుకున్నారు. చిన్నారులతో కేక్ కట్ చేయించారు.

నమ్మకంతోనే మూడోసారి అధికారం

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి

పాలమూరు: మోదీపై ఉన్న నమ్మకంతో మహారాష్ట్ర ప్రజలు బీజేపీ మిత్రపక్షానికి మూడోసారి అధికారం కట్టబెట్టారని జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మహారాష్ట్ర ఎన్నికల్లో ఘన విజయం సాధించిన నేపథ్యంలో పాలమూరు బీజేపీ శాఖ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని తెలంగాణ చౌరస్తాలో సంబురాలు నిర్వహించారు. బీజేపీ శ్రేణులు ఒకరికి ఒకరు స్వీట్లు తినిపించుకుంటూ శుభకాంక్షలు తెలుపుకున్నారు. కార్యదర్శి కిరణ్‌కుమార్‌రెడ్డి, రమేష్, రాములు, జయశ్రీ, యాదయ్య, సుబ్రహ్మణ్యం, నారాయణయాదవ్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



స్వీట్లు తినిపించుకుంటున్న బీజేపీ నాయకులు

30న 'గరికపాటి' ధార్మిక ప్రవచనం

స్టేషన్ మహబూబ్‌నగర్: జిల్లా కేంద్రంలోని అన్నపూర్ణ గార్డెన్స్‌లో ఈనెల 30వ తేదీ సాయంత్రం 5గంటలకు గరికపాటి నరసింహరావు ధార్మిక ప్రవచన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు మద్ది యాదిరెడ్డి, కార్యదర్శి నలిగేశి లక్ష్మీనారాయణ తెలిపారు. స్థానిక తెలంగాణ చౌరస్తాలోని శ్రీగణేష్‌భవన్‌లో శనివారం కార్యక్రమ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ విభాగ్ సత్సంగ్ ప్రముఖ్ రాచాల జనార్దన్, నగర అధ్యక్షులు విగ్నేష్, హన్మంతు, సంపత్, హైందవ శక్తి గ్రూప్ సభ్యులు భాస్కర్, శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న వీహెచ్‌పీ ప్రతినిధులు